# శ్రీకాకుళం జిల్లా రాజపత్రము

**అ సా ధా ర ణ ము**

అధికారమువలన ప్రచురించబడినది

**నెం. 59, శ్రీకాకుళం 2021వ సంవత్సరం ఆగస్ట్ నెల, 23వ తేదీ, సోమవారం**

## విషయ సూచిక

శ్రీ కమీషనర్, ఇచ్ఛాపురం పురపాలకసంఘము, ఇచ్ఛాపురం వారి ప్రకటనలు [ 1 – 2 ]

@@@

## ఇచ్ఛాపురం పురపాలక సంఘం

ఆస్థి పన్ను సవరణ – మూలధన విలువపై ఆస్థి పన్ను మదింపు

## ప్రకటన

(1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘం చట్టం లోని 83వ సెక్షన్ ప్రకారం)

ఇందుమూలముగా యావన్మంది పురప్రజలకు తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘం చట్టం 1965 మరయు తేది: 24.11.2020న జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం.198 లోని "ఆస్థి పన్ను విధింపు నియమాలు - 2020" లనుసరించి ఆస్తుల క్రయవిక్రయాలకు రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థలముల "మూలధన విలువల" ఆధారంగా ఆస్థి పన్ను విధించుటకు ప్రభుత్వం వారు నిర్దేశించియున్నారు. ఈ విధానం తేది: 01.04.2021 నుండి అమలు చేయవలసియున్నది.

కావున ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘం చట్టం, 1965 లోని సెక్షన్ 81, 85 మరియు 87 ప్రకారం ఆస్థి పన్ను విధించుటకుగాను మరియు అట్టి ఆస్థి పన్ను రేటు నివాస భవనముల 'మూలధన విలువ' మొత్తంపై 0.15% మరియు నివాసేతర భవనముల 'మూలధన విలువ' మొత్తం పై 0.30% విధించుటకు కౌన్సిల్ వారి తీర్మాణం నెం.1352, తేది: 02.01.201 నందు ప్రతిపాదించియున్నారు. వివరములు ఈ క్రింది షెడ్యూల్ నందు చూపడమైనది.

# షెడ్యూల్

| వ. నెం. | పన్ను విశిదాము | ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు) | | |
|---|---|---|---|---|
| | | నివాస భవనములపై పన్ను శాతము: **0.15%** | నివాసేతర భవనములపై పన్ను శాతము: **0.30%** | ఖాళీ స్థలముపై పన్ను శాతము: **0.20%** |
| 1 | సాధారణ పన్ను శాతం | 0.075% | 0.150% | 0.100% |
| 2 | నీటి పన్ను శాతం | 0.020% | 0.070% | 0.036% |
| 3 | డ్రైనేజ్ పన్ను శాతం | 0.020% | 0.040% | 0.020% |
| 4 | లైటింగ్ పన్ను శాతం | 0.020% | 0.030% | 0.030% |
| 5 | కన్జర్వేన్సి పన్ను శాతం | 0.015% | 0.010% | 0.014% |
| **మొత్తం పన్ను శాతం** | | **0.15%** | **0.30%** | **0.20%** |

1. ఖాళీ స్థలంలో చెత్త, వ్యర్థ పదార్థాలు ఉండి, అనారోగ్య పరిస్థితుల నెలకొనియున్నట్లుయితే అదనముగా 0.10% పెనాల్టీ విధించబడును.
2. ఇంటి పన్ను మరియు ఖాళీ స్థలం పన్ను మొత్తంపై 8% లైబ్రరీ సెస్ విధించవలెను.

పై షెడ్యూలు తేది:05.06.2021 నాడు ప్రజాశక్తి జిల్లా దినపత్రికలలోముసాయిదా(డ్రాఫ్ట్) నోటిఫికేషన్ జారీ చేయడం జరిగినది. సదరు నోటిఫికేషన్ ప్రకారం తేది:04.07.2021 లోగా ఇచ్ఛాపురం పురపాలకసంఘం పరిధిలోని ప్రజలకు ఏమైన అభ్యంతరములు ఉన్నచో పురపాలక సంఘం కార్యాలయమునకు అందజేయవలసినదిగా కోరడమైనది.

సదరు ప్రకటన అనుసరించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల వారు దాఖలు చేసిన సలహాలు మరియు సూచనలను తేది: 09.08.2021న పురపాలకసంఘం కౌన్సిల్ తో ఏర్పాటు చేసిన సమావేశం నందు చర్చించి, వారు ఇచ్చిన సూచనలు, అభ్యంతరములు పరిగణలోనికి తీసుకొని తేది:05.06.2021న ప్రచురించిన ముసాయిదా ప్రకటనలోని ప్రతిపాదించిన మూలధన విలువపై తుదిరేట్లు షెడ్యూల్ తేది: 01.04.2021 నుండి కొత్త ఆస్థి పన్ను విధింపును అమలు చేయుటకు గాను కౌన్సిల్ వారు తీర్మానం నెం.61, తేది: 09.08.2021న ఆమోదించియున్నారు. కావున సదరు విషయమును పట్టణ ప్రజలకు తెలియజేయడమైనది.

**ప్రదేశము** :ఇచ్ఛాపురం.
**తేది:** 23.08.2021

L. Ramesh Kumar 23/08/21
**కమీషనరు,**
**ఇచ్ఛాపురం పురపాలకసంఘం**

23/8/021